

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





సోమవారం 4 నవంబర్ 2024 పేజీలు 8


## మూసి ప్రక్షాళనకు

# వ్యతిరేకం కాదు

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్.బి.నగర్ నియోజకవర్గం చైతన్య పూరి డివిజన్ పరిధిలోని ద్వారాకవురం కాలనీ నందు మూసి పరివాహక ప్రాంత హైడ్రా బాధితులతో సమావేశమైన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని,బుల్డోజర్లతో పేద ప్రజలకు అన్యాయం చేస్తామంటే బుల్డోజర్లకు అడ్డుగా మేము నిలబడుతాం. రేవంత్ సర్కార్ తమ ఇండ్లను ఎప్పుడు కూలుస్తదో అని కంటి మీద కునుకులేకుండా,తిండి మానేసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పేదల వద్దకు వెళ్లి అధైర్యపడొద్దు మేము మీకు అండగా ఉన్నామంటూ ధైర్యం నింపుతున్న సుధీర్ రెడ్డి .అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన, మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు.మీ ఇంటికి నేను భరోసా ఇస్తున్నానని వారికి తెలియజేశారు.ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి గారు కాలనీవాసులకు భరోసా ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది,లక్ష్మి నారాయణ,మెహన్ రాజ్,అజయ్, రమణా రెడ్డి, అనంత్ మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## డాలర్ మెడోస్ కాలనీలో

# పర్యటించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



దుందిగల్ మేజర్ న్యూస్ : డాలర్ మెడోస్ కాలనీలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూవుతామని, దశలవారీగా ఈ పనులు చేపట్టి కాలనీని మరింత అభివృఎద్ధి చేస్తామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ డాలర్ మెడోస్ కాలనీలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డాలర్ మెడోస్ కాలనీలోని అప్రోచ్ రోడ్డు సమస్యను హౌసింగ్ బోర్డ్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలియజేశారు. అదేవిధంగా డాలర్ మెడోస్ కాలనీలో మంజీరా, వీధి దీపాల వంటి మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృఎద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, డాలర్ మెడోస్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, కాలనీవాసులు దినకర్, వంశీ, కృష్ణ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీదల బస్తీలో నాణ్యత లేని సీసీ రోడ్డు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ బీదల బస్తీలో మొన్న రాత్రి సిమెంట్ రోడ్డు వేశారు. పొద్దునే తొవ్వేసారు. మళ్లీ అక్కడక్కడా అన్ని డ్రైనేజీలను మూసీసారు, మళ్లీ తవ్వేసారు. నాణ్యత లేని రోడ్డు వేశారని బస్తీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రోజున జీహెచ్ఎంసి కమీషనర్ కు కాంట్రాక్టర్ పై బస్తీవాసులు ఫిర్యాదు చేయనున్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించిన కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చిన అండగా ఉంటానని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృూఎష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారంనాడు మూసాపేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృూఎతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలు డివిజన్లో అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు చేస్తున్న అరాచకాలను హైడ్రా పేరుతో ప్రజలను అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికంగా ఉన్న అధికార పార్టీ నాయకులు హైడ్రా పేరును అడ్డుపెట్టుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృూఎష్ణారావు మాట్లాడుతూ గత

మిగతా 2లో



# కాలనీలలోని సమస్యల పరిష్కారంతో పాటు

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## ఎమెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : కాలనీలలోని సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృాషి చేస్తామని ఎమెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా మల్లంపేట్ లోని ఆకాశ్ సొసైటీ, మాన్విత బ్రింధ, డ్రీమ్ వ్యాలీ, ఏపీఆర్ సొసైటీ, గ్రీన్ పార్క్ సొసైటీ, భవనాస్ సొసైటీలలో రోడ్లు, డ్రైనేజీ, మ్యాన్ హోల్ రిపేర్లు, స్ట్రీట్ లైట్లు, తదితర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని కాలనీల సభ్యులు అందజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాటికొండ లక్ష్మినారాయణ 80వ జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,సంఘ సేవకుడు తాటికొండ లక్ష్మినారాయణ 80వ జన్మ దినోత్సవ వేడుకలు చిక్కడపల్లిలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను పలువురు స్నేహితులు, అభిమానులు,ఆత్మీయులుకల్సి ప్రత్యేకంగా కేక్ తినిపించి, జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. లక్ష్మినారాయణకు ప్రత్యేకంగా జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన వారిలో రైల్వే టి.టి.సి. ఎస్. అనిల్కుమార్, ఏండోమెంట్ రిటైర్డు ఈ.ఓ. పి. నర్సింగ్రావు, ఏ.ఆర్. నర్సింహా మూర్తి,రైల్వే తరపున జి. శంకర్,ఏ.ఆర శ్రీనివాస్, విజయ్,బబ్లూ,సలీమ్,డా. మోహన్దాస్,ఆర్. రాజేందర్ ప్రసాద్,రాందాస్,వివేక్, బాల్రాజ్,నర్సింగ్రావు, మల్లేశం గుప్తా,ఏ.సి.పి. నారాయణరావు తదితరులు ఉన్నారు. అంతకుముందు చిక్కడపల్లిలోని సుందరయ్య పార్కులోకూడ లక్ష్మినారాయణ స్నేహితులు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులుకల్సి ప్రత్యేకంగా కేక్ను తీసుకువచ్చి, లక్ష్మినారాయణ చేతులమీదుగా కట్చేసి, ఆయనకు శాలువాకప్పి ఘనంగా సత్కరించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

## నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డ్ లో దాదావు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆదివారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృాఎద్ధి చేశామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృాఎద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృాఎష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పాదయాత్ర పహాడీ షరీఫ్ నుంచి ప్రారంభించాలి

## మైనార్టీల సంపూర్ణ మద్దతు కేటీఆర్కు ఉంటుంది : షర్ఫుద్దీన్ హమీద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 03):అధికారం లో వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచాక పాలన కు చరమ గీతం పాడాలనీ కేటీఆర్ ప్రజల తరుపున, ప్రజల గొంతుగా చేయబోయే పాదయాత్రకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని,పాదయాత్ర ను దక్షిణ రాష్టలలో ప్రాఖ్యాతి గాంచిన పహాడిషరీఫ్ లోని బాబా షర్ఫుద్దీన్ దర్గా నుంచి ప్రారంభించలని మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్ కోరారు. ఆదివారం ఎర్రకుంట లోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయంలొ మాట్లాడుతూ.. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. హైడ్రా పేరిట అమాయక ప్రజలపై బుల్డోజర్ లు పంపి వారి బతుకులను రోడ్డు పాలు చేసిందని అన్నారు. మూసి ప్రక్షాళన పేరిట లక్షల కోట్లు దోసి ఢిల్లీకి కప్పం కట్టేందుకు రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు,విద్యార్థులు, వృద్ధులు,ఉద్యోగస్తులు ఎవరు కూడా సంతోషంగా లేరని,నగరంలొ శాంతి భద్రతలు క్షిణించాయని దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని,తెలంగలొ హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి ఉంది మత కల్లోలలు సృష్టించి లబ్ది పొందటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.బిఆర్ఎస్ పాలనలో శాంతి భద్రతలు అదుపులో ఉండేవని గుర్తు చేశారు. ఇలాంట పరిస్థితుల్లో పాదయాత్ర చేసి ప్రజల తరుపున ప్రభుత్వంపై పోరాడాలని కేటీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో తాను కూడా కేటీఆర్ పాదయాత్రలో పాల్గొంటానని వెల్లడించారు.

## కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**మొదటి పేజి తరువాయి** :పది సంవత్సరాలుగా వందల కోట్ల రూపాయలతో మూసాపేట డివిజన్ ను అభివృాఎద్ధి చేశామని తెలిపారు.రోడ్ల డ్రైనేజీలు మంచినీటి సమస్యలు ట్రాఫిక్ సమస్యలు నిర్మూలన చేపట్టామన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నుండి నియోజకవర్గానికి ఒక్క రూపాయి బడ్జెట్ కూడా ఇవ్వకపోవడంతో అభివృాఎద్ధి కుంట్లుపడిందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు ఏమైనా న్యాయం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా చేసుకున్నారు తప్ప అభివృాఎద్ధి పైన దృాఎష్టిసారించే ఆలోచన లేదన్నారు. పెద్దోళ్ల భవంతులను కూల్చడం మానేసి పేదోళ్ల కడుపులు కొట్టడానికి హైడ్రా తీసుకువచ్చారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎలాంటి ఆపదలు వచ్చినా వెన్నంటి ఉంటానని ఎవరు కూడా భయభ్రాంతులకు గురికాకూడదని ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, జిల్లా గోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### –తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్

చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 3) ః ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తంగడపల్లి మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరంలో వివిధ రోగాల నుంచి బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉచిత వైద్య శిబిరం పేదల ఆరోగ్యం పరిరక్షణకు దోహదపడుతాయన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు స్వైర విహారం చేయడంతో డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో రోగాన్ని గుర్తించి వైద్యం చేసుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో సత్యసేవ సమితి సభ్యులు, గ్రామస్థులు, వైద్యులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

### –చేవెళ్ల ఏడీఈ కె.రాజేష్బాబు

చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 3) ః విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని చేవెళ్ల ఏడీఈ కె.రాజేష్బాబు అన్నారు. చేవెళ్లలో ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యుత్ సరఫరాలో ఏమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ సంస్థకు వినియోగదారుడే ఆధారమన్నారు. విద్యుత్ వినియోగదారుడికి మెరుగైన సేవలందించినప్పుడే సంతృప్తి చెందుతాడని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏఈ రాజేందర్, శంషాబాద్ ఏఈ కోటేశ్వర్రావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సదర్ సమ్మేళనంను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో హర్షం

### –యువనాయకులు గణపురం తరుణ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 3) ః దీపావళి సందర్భంగా నిర్వహించే సదర్ సమ్మేళనంను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని కాంగ్రెస్ యువనాయకులు గణపురం తరుణ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 70ఏళ్ల చరిత్ర కలిగిన సదర్ సమ్మేళన్ను ఆత్మగౌరవాన్ని చాటిచెప్పు తుందన్నారు. దున్నపోతులను అలంకరించి ఆడుతూ పాడుతూ సదర్ సమ్మేళనం నిర్వహించడం తెలంగాణలో సంప్రదాయంగా వస్తుందన్నారు. సదర్ సమ్మేళన్ తెలంగాణ పండుగగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాది నుండి యాదవులంతా గ్రామాల్లో సదర్ నిర్వహించాలని, గొల్లకురమ, యాదవులంతా రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు సాగాలన్నారు.

## నేటి నుండి సహకార సంఘంలో వరిధాన్యం కోనుగోలు

కందుకూరు,మేజర్న్యూస్ ( నవంబర్ 03): కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహాకారం సంఘం ఆధ్వర్యంలో వానాకాంలో పండిన వరిధాన్యం కొనుగోలు చేయనున్నట్లు సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరి రెడ్డి ఓ ప్రకటనలో తె లిపారు. సోమవారం సహకార సఘం ఆవరణలో ఉదయం 11:30 గంటలకు సొసైటి చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్రెడ్డి, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320/, కామన్ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2300 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సన్నరకాలకు క్వింటాలకు 500 బోనస్తో కొనుగోలు చేయడం జరుగు తు ందని తెలిపారు. మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలి

## వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్; తెలంగాణ విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆదివారం కెపిహెచ్బి కాలనీలో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యుత్ మేడ్చల్ జిల్లా చీఫ్ ఇంజనీర్ డిఈ, కూకట్ పల్లి ఏడిఈ , కూకట్ పల్లి ఏఈ చైతన్య లైన్ మెన్ లను ఇతర ఉన్నత అధికారులు కార్యక్రమానికి హాజరై వినియోగదారుల సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాలనీలో ఏఈ చైతన్య ఆధ్వర్యంలో చెట్ల కొమ్మలు తొలిగి, నూతన విద్యుత్ స్తంభాలు, వివిధ కేబుల్ లైన్లు ఏర్పాటు చేశారు. అధికారుల దృష్టికి కాలనీలో కొన్ని కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా రోడ్ల ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి రోడ్లు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఉషా ముల్లపూడి రోడ్డు లో రోడ్డుకి ఇరువైపులా విద్యుత్ స్తంభాలు రోడ్డుపైన ఉండటం వల్ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని కాబట్టి వెంటనే అధికారులను రోడ్డుపై ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించాలని కోరుతూ కాలనీలో కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమై అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ లోని శివనగర్ ఏ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామరం లోని చిత్తరమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వివరించారు. ఈ విషయంపై స్పందించిన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యల ఏవైనా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కమిటీకి హామీ ఇచ్చారు. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు రత్నేశ్వరావు, వి రామకృష్ణ, ట్రెజరర్ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ మున్నా, శేఖర్ రెడ్డి, బాలాజీ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పర్వదిన వేడుకల్లో విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్ మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ పరిధిలో దీపావళి పర్వదినాన సందర్భంగా వరలక్ష్మి టింబర్ డిపో వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లక్ష్మి పూజలు నిర్వహించి టింబర్ డిపోలో ప్రత్యేక దీపారాధన కార్యక్రమాల్లో పాల్గొని బాణసంచా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం నిర్వాహకులు బోజన తాంబూలాలు స్వీకరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ మేరకు పలువురు శ్రేయోభిలాషులు, విశ్వకర్మలు ఆత్మీయ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణమాచారి, విశ్వకర్మ సభ్యులు పి.వెంకట్ సునీల్, పి.వెంకట్, లక్ష్మణ్, మౌనప్ప, వెంకటాచారి, మల్లయ్యచారి, మహేందర్ రెడ్డి, సురేందర్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్



మాజీ సంయుక్త కార్యదర్శి అశోకాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



దుండిగల్ మేజర్ న్యూస్ : ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈనెల 5న రాష్ట్రానికి రానున్నారని, బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్లో కుల గణనపై మేధావులు, పౌర హక్కులు, విద్యార్థి, కుల సంఘాల నేతలతో జరిగే సమావేశంలో పాల్గొననున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా విద్యా నాగ సావిత్రి పుష్పాలంకరణ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్; కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మెయిన్ రోడ్ తబలా హోటల్ లో బిజెపి నాయకులైన ముద్దా వైవి సుబ్రహ్మణ్యం అనూష కుమార్తె విద్యా నాగ సావిత్రి పుష్పాలంకరణ వేడుకకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని చిరంజీవి విద్యా సావిత్రిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ రూపాస్ ఉమెన్స్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆధునికత పెరిగిన కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మారిన ఆహారపు అలవాట్లు, పెరిగిన కాలుష్యం కూడా పలు సమస్యలకు కారణమవ్తున్నాయని, అలాంటి వాటిలో సంతానలేమి కూడా ఒకటని, సంతానలేమితో బాధపడుతున్న వారికీ డాక్టర్ రూపాస్ ఉమెన్స్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సంతాన ప్రాప్తిని కలిగిస్తున్నారని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్పేర్కొన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ లో డాక్టర్ రమేష్, డాక్టర్ రూపాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ రూపాస్ ఉమెన్స్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మాతృత్వం లేని తల్లిదండ్రులకు ఫెర్టిలిటీ సెంటర్లు సంతాన ప్రాప్తిని కలిగిస్తూ వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాసు వెంకటేష్, సంధ్యా హన్మంతు రావు, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జిఒ కేంద్ర సంఘం నేతలకు దీపావళి పండుగ శుభకాంక్షలు తెలిపిన జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్‌ః టి.ఎన్.జి.ఓస్.యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వేంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి,ఆదిలాబాద్ అధ్యక్షులు ఆశోక్,నగర అధ్యక్షులు శ్రీకాంత్‌లను ప్రత్యేకంగా ,స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షులు,టి.ఎన్.జి.ఓ.జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, యూనిట్ ప్రతినిధులు రుగేష్,ఫెరోజ్ అహ్మద్,సుదర్శన్, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి, అనిల్, ఇస్మాయిల్,కె.శ్రీనివాస్,సుదర్శన్ కలీమ్,షాబు ద్దీన్‌లుకల్సి శాలువాకప్పి,పూలబోకే అందజేసి ఘనంగా సత్కరించి,మిఠాయి తినిపించి,ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.



**PUBLIC NOTICE**

The public in General are hereby informed that our client K.L.SRINIVAS RAO, son of late K. Laxmanji, aged about 58 years, Occ: Electrical Engineer, R/o.H.No.12-11-1127, Boudha Nagar, Warasiguda, Secunderabad, who is owner of the Southern Part of the Property i.e. H.No.12-11-1127, Boudha Nagar, Warasiguda, Secunderabad. The then Northern property owner i.e. Smt. K. Lakshmi Bai, executed an alleged Sale Deed in favour of **S.NARA GOUD,** S/o. Bala Goud in respect of H.No.12-11-1127/1, admeasuring in all 193 sq.yards, Boudha Nagar, Warasiguda, Secunderabad and as such she filed a suit vide O.S. No.276 of 2005 before the XII Sr. Civil Judge (FTC), CCC, Sec'bad against me, for Recovery of Possession and the same was decreed on 01-08-2008 in favour of Smt.K.lakshmi Bai. Against the said Judgment and Decree, our client Sri K.L.Srinivas Rao filed Appeal before the Hon'ble High Court of Telangana vide CCCA No.241 of 2008. The said CCCA is still pending before the High Court, for adjudication. According to our client, any person entering into any transaction in respect of Northern side portion of property i.e. H.No.12-11-1127/1, with S.NARA GOUD, S/o.Bala Goud, as the matter is subjudice and pending before the Hon'ble High Court in CCCA No.241 of 2008, or with any other third parties, without the knowledge or consent of our client, will be doing so at their own risk as to costs and consequences. Any person intending to have any information with regard to the above said property can contact the undersigned or K.L.Srinivas Rao, Mobile No.98480- 66171.

**(MANU)** Advocate,
Premises No.10-3-174, St.John's Road, Sec'bad, Cell No.98481-35219.

# నేరేడ్‌మెట్‌లో వైభవంగా సదర్ వేడుకలు

## -సదర్ సందడిలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్, నాయకులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ లోని మూడుగుళ్ళ వద్ద 'సదర్' వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. నేరేడ్ మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి, తమ ఇంటి నుంచి ర్యాలీగా మూడుగుళ్ళ వద్దకు తీసుకుని వచ్చారు. దున్నపోతులు రెండు కాళ్లను పైకి ఎత్తి చేసిన విన్యాసాలకు ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ , సంఘ సేవకులు మండలి రాధాకృష్ణ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పలువురు హాజరైనారు. ఈ సందర్భంగా వారు యాదవులకు సదర్ ,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరిపినందుకు యాదవు సోదరులను ప్రత్యేకంగా అభినందించారు. దీపావళి తరువాత యాదవులు నిర్వహిస్తు న్న సదర్ వేడుకలు ప్రజలకు ఎంతో సంతోషానిస్తాయ న్నారు.యాదవులు పశువు లను ఎంతో ప్రేమతో పెంచుకుంటూ వాటితో వేడుకలు నిర్వహిస్తుండడం గర్వించదగిన విషయమని అన్నారు. యాదవుల అభ్యున్నతికి ఎల్లవేళలా తమ వంతు సహకారం అందచేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం పరుశురాం రెడ్డి,మేకల రాముయాదవ్, పూలపల్లి సుందర్ యాదవ్, రాజు యాదవ్, నరేందర్, సర్వేష్, చిన్నయాదవ్, వెంకటేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో స్వయం డిజైనర్ స్టూడియో..

## ప్రారంభించిన సినీ నటి ప్రణిత సుభాష్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్వయం డిజైనర్ స్టూడియో పేరుతో హైదరాబాదులో సరికొత్త డిజైనర్ స్టూడియో అందుబాటులోకి వచ్చింది. యమునా బధిత ఏర్పాటు చేసిన ఈ ఫ్లాగ్ షిప్ స్టోర్ ను ప్రముఖ సినీనటి ప్రణీత సుభాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణీత సుభాష్ మాట్లాడుతూ.. ఒకప్పుడు డిజైనర్ దుస్తులు డిజైనర్లు హైదరాబాదులో అందుబాటులో ఉండేవారు కాదని కానీ ఇప్పుడు ప్రపంచ వేదికపై హైదరాబాద్ డిజైనర్ లో తమ ఖ్యాతిని చాటుతున్నారని అన్నారు అంతే కాకుండా సాంప్రదాయ దుస్తులకు ఆధునికతను మేళవిస్తూ అద్భుతంగా సృష్టిస్తున్నారన్నారు శుభకార్యాలు, అందాల వేడుకలు ఏవైనా ఇప్పుడు డిజైనర్ దుస్తులు ప్రత్యేకంగా నిలుస్తున్నాయన్నారు. తాను సైతం డిజైనర్ దుస్తులను అవసరానికి అనుగుణంగా ధరిస్తానని చెప్పారు. నిర్వాహకురాలు యమునా బదిత మాట్లాడుతూ తాను లండన్ లో మాస్టర్ చేశానని డిజైనర్ రంగంపై తనకున్న అభిలాషతో ఈ స్టోర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాము అందించే డిజైన్లు సౌకర్యవంతంగా అందాన్ని ఇనుమడింపజేసేలా ఉంటాయని అన్నారు. స్వయం అంటే సంస్కృతంలో స్వంతం అని అర్థం అన్నారు. సొంతంగా ప్రేమించడం మనం ధరించిన వాటిని ఇష్టపడటం కోసం ఈ పేరును ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. గతంలో ఆన్లైన్లో తమ సేవలు అందించామని, ఇప్పుడు నగరవాసులకు ఈ స్టోర్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. ఖాజా గూడా లో ఏర్పాటుచేసిన ఈ స్టోర్ ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. **స్వయం డిజైనర్ స్టూడియో గురించి...** యమునా బదితాచే స్థాపించబడిన, స్వయం డిజైనర్ స్టూడియో స్వీయ వ్యక్తీకరణను జరుపుకునే అనుకూలీకరించదగిన ఫ్యాషన్లో ప్రత్యేకత కలిగి ఉంది. చక్కదనం మరియు సౌకర్యాలపై దృష్టి సారించి, బ్రాండ్ హైదరాబాద్లో తన మొదటి స్టోర్తో ఫ్యాషన్ పరిశ్రమలో గణనీయమైన ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది.

# 'మంచితనం పిచ్చంటే నేను పిచ్చోణ్ణే!'-అరిగపూడి విజయకుమార్

ముషీరాబాద్,మేజర్న్యూస్ : అరిగపూడి పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజసేవకుడు ఏ.విజయ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగాయి. విజయ్‌కుమార్ సతీమణి కృష్ణకుమారి పేరున నెలకొల్పిన స్మారక పురస్కారాలను ఈ సందర్భంగా ప్రదానం చేసారు.కార్యక్రమంలో వక్తలు కృష్ణకుమారికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ 'మంచితనం పిచ్చి అని అంటే తాను పిచ్చోడినేనని' విజయ్‌కుమార్ అన్నారు.తాను చేస్తున్న సమాజసేవను దాతృత్వాన్ని తన సతీమణి ,కుటుంబసభ్యులు ఎన్నడూ అడ్డుకోలేదని, అది తన అదృష్టమని అన్నారు. ఎందరో మహానుభావులతో అనుబంధం ఏర్పడటం తనకు ఆనందాన్ని ఇస్తుందన్నారు. తన సతీమణి జ్ఞాపకాలను ఆయన గుర్తుచేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. 'కొన్ని విషయాలు చెప్పలేకపోవడంలోనే గొప్పతనం ఉంటుందని' విజయకుమార్ తన సతీమణితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ



భావోద్వేగానికి గురయ్యారు. భార్యలేని లోటు మగాడికి భారమేనని అన్నారు. వల్లూరి రాఘవ, స్వాతి,కిరణ్మయి,చిత్రలేఖ, సిద్ధిరెడ్డి రామానుజం, పెండ్యాల లక్ష్మిలకు పురస్కారాలను ప్రదానం చేసారు. బిక్కికృష్ణ.పద్మశ్రీలత,రాధాకుసుమ, జల్దివిద్యాధరరావు తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# టిటిడి పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డికి అభినందనలు



కాప్రా మేజర్ న్యూస్..తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి ఎన్నిక కావడం పట్ల తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం సీనియర్ టిడిపి నాయకులు రుద్రగోని రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సిరెడ్డిని మర్యాద పూర్వకంగా నాయకులతో కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటేష్ గౌడ్,కీసర ప్రేమ్ కుమార్ గౌడ్,రాగీరు నాథం,తైదల బీరప్ప,సంకూరి రామకృష్ణ గౌడ్, ఆర్ సూర్య తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సదస్సు




యువ భారతి , వంశీ సంస్థల ఆధ్వర్యం లో తెలుగు భాషా వ్యాప్తి పై సదస్సు జరిగింది.కొత్త తరానికి తెలుగు ను ఎలా పరిచయం చేయాలో వక్తలు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో లైబ్రరీ పీరియడ్ ఖచ్చితంగా ఉండాలని సూ చించడం గొప్ప పని అని అభినందించారు. కార్యక్రమము లో డాక్టర్ కేవీ రమణా చారి ,డా. విశ్వనాధం, సుధామ అక్కిరాజు డా.ఫణీంద్ర పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఐ ఐ ఎమ్ సీ కళాశాల ఆడిటోరియంలో జరిగింది **:ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## బీజేపీ నేత డీఎన్ వెంకటేష్‌కు ఘన నివాళులు

### బీజేపీ పటిష్టతకు అంకితభావంతో పని చేశారు

### ఎంపీ ఈటల రాజేందర్






మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : బీజేపీ మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డీఎన్ వెంకటేష్ సంతాప సభ కార్యక్రమం ఆదివారం నేరేడ్ మెట్ జీకే సరస్వతీ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాం చందర్ రావు, కార్పొరేటర్లు క్యానం రాజ్య లక్ష్మి, ఊరపల్లి శ్రావణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్ లతో పాటు బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున హాజరై వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఎంపీ రాజేందర్ మాట్లాడు తూ..వెంకటేష్ 40 సంవత్సరాలుగా బీజేపీ అభ్యున్నతికి నిబద్ధతతో పని చేశారన్నా రు. తను నమ్మిన సిద్ధాంతాల కోసం, నియమ నిష్ఠలతో పని చేశారని కొనియాడారు. వారి కుటుంబానికి బీజేపీ కార్యకర్తలు అండగా నిలుస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ కె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు డాక్టర్ నరసింహ గౌడ్, గౌలికర్ ఆనంద్, రాముయాదవ్, వాసంశెట్టి శ్రీనివాస్, భాను ప్రకాష్, గీతామూర్తి, ఉడుత నవీన్, జీడి బాలచందర్ గౌడ్, బక్కనాగరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి,రామచందర్ , డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరై మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు



# ఆసరా కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఆసరా కమిటీ సభ్యులు ఆటో నగర్ లోని మహావీర్ హరినా వనస్థలి నేషనల్ పార్క్ లో కార్తీక వన భోజన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజెన్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం ఆసరా కమిటి సభ్యుల కోసం చేపడుతున్న పథకాలు, వాటిలోని లోపాలను సభలో వివరించగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం ఆసరా కమిటి సభ్యుల కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో అమలుపరిచే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ ఆసరా కమిటీ అధ్యక్షుడు పట్టి యాది రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మన్సూరాబాద్ మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, 28 సీనియర్ సిటిజెన్ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంటను పరిశీలించిన కార్పొరేటర్

## – చత్ పూజకు ఏర్పాట్లు పూర్తి : క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదివారం బండ చెరువు వద్ద బతుకమ్మ నీటికుంట (బేబిపాండ్) ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బీహారీలు తమ సంప్రదాయం ప్రకారం ప్రతి యేటా ఛాట్ పూజ నిర్వహణకు ఇక్కడికి వస్తుంటారని తెలిపారు. ఈ నెల 7వ తేదీన బీహారీలు తమ సంప్రదాయం ప్రకారం ఘనం గా జరుపుకునే చత్ పూజకు బండచెరువు బతుకమ్మ కుంట వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సూర్యాస్తమయ సమయంలో బీహారీలు నీటిలోకి దిగి చత్ పూజలు చేస్తుంటారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇందులో భాగంగానే బేబి పాండ్ ను శుభ్రం చేయించి పరిశుభ్రమైన నీటిని నింపుతున్నామని ,బీహారీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో ఆమెతో బాటు బీజెపి నేత ఉమాకాంత్, బీహార్ కమ్యూనిటీకి చెందిన నిర్వాహకులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో పార్కులను సందర్శించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

- శిథిలావస్థకు చేరుకున్న ఆట పరికరాలకు మరమ్మతులు
- పరిసరాల పరిశుభ్రత పాటించేవిధంగా చర్యలు తీసుకోవాలని
- సిబ్బందికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ హెచ్‌ఎమ్‌డిఎ పార్క్, గౌతమ్‌బుద్ధ పార్కులను ఆదివారం స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పార్కులోని వీధి దీపాలు, చెత్తా చెదారాలు, బాత్‌రూమ్స్ మెంటేనెన్స్, వాకింగ్ ట్రాక్ , ఓపెన్‌జిమ్, ప్లే ఎక్విప్‌మెంట్స్ చాలా వరకు సరైన విధంగా నిర్వహణ లేక ఇబ్బందికరంగా ఉందని వాకర్స్ కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ పార్కుల్లో శిథిలావస్థకు చేరుకున్న పరికరాలకు వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా చిల్డ్రన్స్‌పార్క్, ఓపెన్ జిమ్, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికపుడు పారిశుద్య పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పార్క్‌కు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేసే విధంగా అతిత్వరలోనే చర్యలు చేపడతామని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎమ్‌డిఎ వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ రామక్రిష్ణ, జగన్మోహన్, వెంకటేష్, పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రెడ్డి, హనుమంతరావు, శరత్, చందు, సుధీర్, సితార్ హారా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తయి – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి లోని శ్రీ పుల్లూరి నారాయణదాస్ కల్యాణ మండపం లో జరిగిన 5వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు, తైక్వాండ్ ఛాంపియన్ షిప్ 2024. ఈ కంపిటిషన్ కార్యక్రమంలో కర్ణాటక, మహారాష్ట్ర, బెంగళూరు, ముంబాయి, తెలంగాణ లోని నాగర్ కర్నూల్, వరంగల్, పెద్ద పల్లి జిల్లాల నుండి 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నీయుద్ధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు టి.సంతోష్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ప్రతిభ కనబరించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మేడల్స్, బహుమతులు సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం లక్ష్మి రుద్రమ దేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఫౌండర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, రవి, శ్రీధర్, సత్య శంకర్ తదితర మాస్టర్లు, అకాడమీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీసరస్వతి కాలనీకి జీహెచ్ఎంసీ నుంచి చెత్త రిక్షాను కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఇప్పించారు. ఆదివారం రిక్షా ఇప్పించేందుకు కృషి చేసిన కార్పొరేటర్ కు కాలనీ ప్రసిడెంట్, సెక్రటరీ, ఇతర కార్యవర్గ సభ్యులు కాలనీ వాసుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెత్త రిక్షా తమ కాలనీ నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు సహాయపడుతుందని అన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సత్యసాయి జన్మదిన కానుకల పంపిణీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో శ్రీ సత్య సాయి సంస్థ వారు సత్య సాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సత్య సాయి బాబా సేవలను కొనియాడారు. తను 14 ఏళ్ల వయసులో బాబాగా మారి తనది సాయిబాబా మరో రూపంగా భక్తులకు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు, భక్తులతో కలిసి నామ సంకీర్తనలు ఆలపించారు. హిమాయత్ నగర్, దోమలగూడ, అశోక్ నగర్ ప్రాంతాలలో రోడ్లను పరిశుభ్రంగా ముంచేందుకు నిరంతరం కృషి చేస్తున్న జిహెచ్ఎంసి మహిళా కార్మికులకు జయంతి కానుకలను పంపిణీ చేశారు. బాబా వారి ప్రసాదంగా వెజ్ బిర్యాని, స్వీట్ ప్యాకెట్లను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వెంకట్రావు, లక్ష్మి, మాధవి లత, మల్లేశ్వరి, కృష్ణారావు, సోమేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామగౌడ్, మహేష్, ఎంబికే నాయుడు, ప్రియ రాజేశ్వల్, సంజీవరెడ్డి, సాయి కుమార్, అభిషేక్, హితేష్, శేఖర్,పాల్గొన్నారు.

# కథల పోటీలలో సత్తా చాటిన వలిపే రామ్ చేతన్



ముషీరాబాద్ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కథల పోటీలలో సత్తా చాటిన ప్రజ్ఞాన్ ది స్కూల్ విద్యార్థి వలిపే రామ్ చేతన్ ను హెచ్ ఎం, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపింది.తెలుగు భాష ఔన్నత్యాన్ని, ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాదు వారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్రస్థాయి కథల పోటీలను హైదరాబాదులో నిర్వహించారు. ఈ పోటీలలో ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ ది స్కూల్ లో 10వ,తరగతి చదువుతున్న వలిపే రామ్ చేతన్ తాను వ్రాసిన విలువల విలువ అనే కథకు గాను రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతికి ఎంపిక కావడం జరిగింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 453 కథలు పోటీకి రాగా అందులో ప్రథమ విజేతగా నిలిచిన వలిపే రామ్ చేతన్ కు నవంబర్ 3న హైదరాబాద్ నగరం రవీంద్ర భారతిలో సన్మానంతో పాటు, నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటుగా మంచి విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు కూడా అందజేశారు. విద్యార్థికి సరియైన శిక్షణ, తర్ఫీదుని ఇచ్చి ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల పేరును గొప్పగా నిలబెట్టిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం అరుణ్ సూర్య, శకుంతల, నళిని అభినందించారు.

# దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతా

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దశల వారీగా కాలనీలో అభివృఎద్ధి పనులను చేపడతామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాలసునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె, ఏఈ మధురిమతో కలిసి డివిజన్ పరిధిలోని ఎంజె కాలనీలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆమె స్థానికులను కలిసి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో అనేక సంవత్సరాలుగా రోడ్లు లేవని, కరెంటు సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికులు తన దృఎష్టికి తీసు కుని వచ్చిన సమస్యలన్నీ నిధుల లభ్యతను బట్టి తప్పకుండా వెంటనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కాలనీలో అభివృఎద్ధి పనులకు జీహెచ్ఎంసీకి ప్రతిపాదనలు పంపుతానని చెప్పారు.నిధులు మంజూరైన వెంటనే ఆయా అభివృఎద్ధి పనులు చేపడతా నని,అదే విధంగా విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారుల దృఎష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. తాను మౌలాలి డివిజన్ లో చేస్తున్న



అభివృఎద్ధి పనులకు ప్రజలు అందరూ తమ సంపూర్ణ మద్దతు నివ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజె కాలనీ వాసులు వెంకటేష్ గౌడ్, ప్రసాద్ చౌదరి, అనంతరాం, శాంతారామ్, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్‌లో జరిగే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## జిల్లా కార్యదర్శి పి.సత్యం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ లో పార్టీ ఆఫీసు లో శాఖ కార్యదర్శి ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చెయ్యాలని సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడంలో కూకట్ పల్లి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3 సంవత్సరంలలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుంది అని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజవర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలి అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని అన్నారు.




ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృఎష్ణ రావు, జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య, ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం. శంకర్, ఎం. నరేష్,జిల్లా నాయకులు లింగస్వామి,ఏ. విజయ, శివ ప్రసాద్,పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ ఆఫ్ రోబోటిక్స్‌ను స్థాపించడానికి నామ్టెక్-ఏబీబీ అవగాహన ఒప్పందం

## 2025లో స్కూల్ ఆఫ్ రోబోటిక్స్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఏబీబీ రోబోటిక్స్, న్యూ ఏజ్ మేకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నాంటెక్)లు సంయుక్తంగా స్కూల్ ఆఫ్ రోబోటిక్స్ను స్థాపించడానికి అవగాహన ఒప్పందం (ఎంఓయు) పై సంతకం చేశాయి. 2025 నాటికి ఈ పాఠశాలను అందుబాటులోకి తీసుకొని రానున్నారు. భారత్లో ఆటోమేషన్, రోబోటిక్స్ నైపుణ్యాలు, పరిశ్రమ ఏకీకరణ విద్యలో ఉన్న అంతరాన్ని తొలగించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఏబీబీ ఇండియా అధ్యక్షుడు (రోబోటిక్స్ అండ్ డిస్క్రీట్ ఆటోమేషన్ విభాగం) సుబ్రత కర్మాకర్ మాట్లాడుతూ.. విద్య, నైపుణ్యం, యువత ఉపాధికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉన్నత-నాణ్యత ఇంజనీరింగ్, సాంకేతిక విద్యలో పెట్టుబడి పెట్టనున్నామన్నారు. నైపుణ్యాలతో కూడిన విద్యను అందించి వారిని ఇప్పుడున్న కాలానికి అనుగుణంగా సన్నదం చేసేందుకు ఈ ఒప్పందం ఉపయోగపడుతుందన్నారు. రోబోటిక్స్, ఆటోమేషన్లో వినూత్న విద్యావిధానాన్ని ఏకీకృఎతం చేయడానికి, తయారీ రంగం నిరంతర వృఎద్ధికి తాము మద్దతునిస్తున్నామన్నారు. నామ్టెక్ డైరెక్టర్ జనరల్ అరుణ్ కుమార్ పిళ్లై మాట్లాడుతూ.. దేశంలో రోబోటిక్స్ ఇంజనీరింగ్లో ప్రతిభావంతుల కొరత ఉందన్నారు. తయారీ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం-ఆధారిత భారతదేశం) భారతదేశ దృఎష్టితో, ఈ సహకారం రోబోటిక్స్ రంగం వృఎద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రపంచవ్యాప్తంగా పోటీ ప్రతిభను సృఎష్టించడంలో సహాయపడుతుందన్నారు. సుస్థిరత, నిర్వహణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతికతలలో నైపుణ్యం కలిగిన ఉన్నత-నాణ్యత, ప్రపంచ-స్థాయి ఇంజనీరింగ్ వర్క్ఫోర్స్ను సృఎష్టించడం తమ లక్ష్యమన్నారు. స్కూల్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్, స్కూల్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ డిజైన్, ఏఐ, స్కూల్ ఆఫ్ సస్టైనబిలిటీ, స్కూల్ ఆఫ్ రోబోటిక్స్, స్కూల్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ వంటి ఐదు పాఠశాలలు నామ్టెక్ నిర్మించిందన్నారు. 2023లో, భారతదేశం 8,510 ఇండస్ట్రియల్ రోబోట్ల ఇన్స్టాలేషన్తో కొత్త రికార్డును నెలకొల్పింది, ఇది గతేడాదితో పోలిస్తే 59% పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, వార్షిక రోబోట్ ఇన్స్టాలేషన్లలో భారతదేశం ఇప్పుడు ఏడవ స్థానంలో ఉంది. ముఖ్యంగా రోబోటిక్స్ ఇంజనీర్లు, రోబోట్ డిజైన్ ఇంజనీర్లు, అప్లికేషన్ ఇంజనీర్లు, స్మార్ట్ ఫ్యాక్టరీ డిజైనర్లు వంటి ఉద్యోగాల కోసం రోబోటిక్స్ రంగం ఉద్యోగావకాశాల పెరుగుదలను ఎదుర్కొంటోంది.

# విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ సందర్భంగా..వాకథాన్ నిర్వహించిన: ఎల్ఐసి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : విజిలెన్స్ అవేర్నెస్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో ఆదివారం జంట నగరాల్లో ( హైదరాబాద్ ,సికింద్రాబాద్) లోని ఉన్న అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏజెంట్ల భాగస్వామ్యంతో వాకథాను నిర్వహించింది. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ప్రతి సంవత్సరం జరుపబడుతోంది. అత్యంత చిత్తశుద్ధి కలిగిన వ్యక్తిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఈ కార్యక్రమాలు ప్రతి ఏడాది జరుపుతారు. ఎల్ఐసి లో, అక్టోబర్ 28న సమగ్రతా ప్రతిజ్ఞతో ప్రారంభమై ఈ ఆదివారం వాకథాన్ తో కార్యక్రమాలు ముగిశాయి .ఈ వారంలో ఆన్లైన్ క్విజ్, ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ వాకథాన్ 450 మంది సిబ్బంది ఏజెంట్లు పాల్గొన్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, మింట్ కాంపౌండ్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్, ప్రసాద్ ఐమాక్స్, లుంబినీ పార్క్ మీదుగా ఎల్బీసీ జోనల్ కార్యాలయం వద్ద ముగిసిన పాదయాత్రను జోనల్ మేనేజర్ వునీత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. దారి పొడవునా అవగాహన కల్పించే సందేశాల ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం వునీత్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు, రోజువారీ కార్యకలాపాలలో విజిలెన్స్ కోణంలో అంతర్దృఎష్టియొక్క ప్రాముఖ్యత ను విశ్లేషిస్తూ,ప్రివెంటివ్, శిక్షాత్మక విజిలెన్స్ ద్వారా అవినీతిని అరికట్టడంలో ప్రివెంటివ్ విజిలెన్స్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎస్ఐసి తన మొదటి విజిలెన్స్ మాన్యువల్ ను ప్రారంభించిందని, దీనిని సిఇఒ, ఎండి సిద్ధార్థ్ మొహంతి ముంబైలోని సెంట్రల్ ఆఫీస్ లో ఆవిష్కరించారని ఆయన తెలిపారు. రీజనల్ మేనేజర్ ఆర్. సతీష్ బాబు మాట్లాడుతూ, అవినీతి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే విజిలెన్స్ అవేర్నెస్ వీక్ ఉద్దేశమన్నారు. జోనల్ విజిలెన్స్ అధికారి కె. సునందన్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సివిసి పాఠశాల, కళాశాల స్థాయిలలో ఉపన్యాసాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఇది యువత మనస్సులలో నివారణకు సందేశాన్ని తీసుకువెళుతుందని అన్నారు. ఎం రవి కుమార్, ఉతుప్ జోసెఫ్, జి. మధుసూధన్, ప్రమోద కుమార్ సాహూ ఇతర ఉన్నతాధికారులు వాకథాన్ పాల్గొన్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంలో పోలీసు బృఎందాలు తోడ్పడి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించారు.

# వైభవంగా సదర్ వేడుకలు





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ లోని మూడుగుళ్ళ వద్ద 'సదర్' వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. నేరేడ్ మెట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి, తమ ఇంటి నుంచి ర్యాలీగా మూడుగుళ్ళ వద్దకు తీసుకుని వచ్చారు. దున్నపోతులు రెండు కాళ్లను పైకి ఎత్తి చేసిన విన్యాసాలకు ఆహుతులు మంత్రముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా యాదవులకు సదర్ ,దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సదర్ ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరిపినందుకు యాదవులను ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. దీపావళి తరువాత యాదవులు నిర్వ హిస్తున్న సదర్ వేడుకలు ప్రజలకు ఎంతో సంతోషానిస్తాయన్నారు.యాదవులు పశువు లను ఎంతో ప్రేమతో పెంచుకుంటూ వాటితో వేడుకలు నిర్వహిస్తుండడం గర్వించ దగిన విషయమన్నారు. యాదవుల అభ్యున్నతికి బీజేపీ పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో పూలపల్లి సుందర్ యాదవ్, రాజు యాదవ్, నరేందర్, సర్వేష్, చిన్నయాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత డీఎన్ వెంకటేశ్‌కు ఘననివాళులు : గీతామూర్తి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః డీఎన్ వెంకటేశ్ బీజేపీ నేత ఆకస్మిక మృతి బాధాకరమని సీనియర్ బీజేపీ నేత, తెలంగాణ బీజేపీ సంస్థాగత ఎన్నికల సహరిటర్నింగ్ ఆఫీసర్ గీతామూర్తి పేర్కొన్నారు. ఘననివాళులు అర్పించారు. పార్టీనే జీవితంగా భావిస్తూ అత్యంత క్రమశిక్షణతో ఎదిగిన వెంకటేశ్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని సంతాపం తెలిపారు.పార్టీపట్ల నిబద్ధతతో ఉండే గొప్ప కార్యకర్తలు, నేతల ఆకస్మిక మృతి పార్టీకి తీవ్రనష్టాన్ని గురిచేస్తుందని , వెంకటేశ్ లేని లోటును పూడ్చడం కష్టమని ఆమె వెంకటేశ్ కుటుంబానికి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు.ఈమేరకు బీజేపీనేత గీతామూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

# మాధవ నగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఇటీవల చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ లో చిన్నారి వీధి కుక్కల బారిన పడి తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటుచేసు కుంది. మాధవ నగర్ కాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని, కాలనీవాసులు వాటి పట్ల అప్రమత్తంగా వ్యవహరించి వాటి బారిన పడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.కాలనీవాసులు వీధి శునకాల బారిన పడకుండా జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాలనీలో నీ రోడ్ నెంబర్ సెవెన్ మరియు రోడ్ నెంబర్ వన్ ఎస్ వి కాలనీలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయి చిన్నపిల్లలని అతికిరాతంగా కరుస్తున్నాయని , ఎవరికివారు తగు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సమాచారం అందించే బాధ్యత కాలనీవాసులపై ఉంది. పిల్లలని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి కాలనీవాసులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు స్పందించి జిహెచ్ఎంసి వారికి తెలియజేసి ప్రజా ప్రతినిధులు దృఎష్టికి తీసుకెళ్లి కుక్కల భారీ నుండి కాలనీవాసులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# వంద వారాల జ్ఞానమాల విజయవంతం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ మండల పరిధిలోని అనుమగల్ హయత్ నగర్ ఓల్డ్ నేషనల్ హైవే పక్కన ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వంద ఆదివారాలు పూలమాల విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, రాష్ట్ర జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల బాబు ముఖ్య అతిథులుగా, రాష్ట్ర నాయకులు క్రాంతి, రాష్ట్ర టీయూఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందాల బల్దేవా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు దిండు ప్రవీణ్ గౌడ్, అంబేద్కర్ విగ్రహ దాత బోడ నరసింహ, ప్రధాన కార్యదర్శి జయ ఈశ్వర్, గంగని లక్ష్మయ్య, బోడ యాదయ్య, పుడీల నరసింహ,గంగని శ్రీనివాస్, గంగని రాము, కోటపాక రమేష్, గుడేటి లింగస్వామి, పెద్ద ఎత్తున అభ్యుదయ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి చేయూత





హయత్ నగర్, మేజర్ న్యూస్ః పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూ తనం దించింది. ఆదివారం నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో చింతకుంట వెంకటేశ్వర్లు- ఆది లక్ష్మి కుమార్తె కీర్తి వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పుస్తె, మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తె మట్టలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రజినీకాంత్, లోకేశ్, హర్షవర్ధన్, నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం మార్నింగ్ వాక్ లో భాగంగా శ్రీనివాస కాలనీలో పర్యటించి, కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు విధుల్లో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో అవస్థలు పడుతున్నామని తెలపడంతో కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా కాలనీవాసుల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మాణిక్ రెడ్డి, ధర్మారెడ్డి, కృష్ణ, వెంకట్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ వారు ముందుకు రావడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. అదేవిధంగా మారుతున్న జీవన విధానంతో మన లైఫ్ స్టయిల్ లో మానసిక ఒత్తిడితో అనేక మంది మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని కార్పొరేటర్



నార్నె శ్రీనివాస రావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి : టి.చిరంజీవులు మాజీ ఐఎఎస్ అధికారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బీసీ లు రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్, మాజీ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మిర్యాలగూడలో జరుగుతున్న బీసీ గర్జన కుఎల్ బీ నగర్ నుంచి పలువురు బీసీ నేతలు బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు చిరంజీవులు, పలువురు బీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ కన్వీనర్ టీ చిరంజీవులు మాట్లాడుతూ బీసీ లను ఇన్ని రోజులు రాజకీయ పార్టీలు వోట్ బ్యాంకుగా వాడుకుని అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ లు సంక్షేమ పథకాలకోసం పోరాటాలకు. ముగింపు పలికాలని కోరారు. రాజకీయ చైతన్యం భూమిక గా రాజ్యాధికారం సాధించేంత వరకు పోరాటం చేయాలని కోరారు. బీసీ డాక్టర్ల ఫోరమ్ కన్వీనర్ డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ బీసీ గర్జన బీసీ లకు ఆత్మ గౌరవ బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ కేవి గౌడ్, జాతీయ స్పోక్స్ పర్సన్ వేముల కొండల్ గౌడ్,ఉపాధ్యక్షులు చెన్న శ్రీకాంత్ ,బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీ జె ఎసి చైర్మన్ అవ్వారు వేణు కుమార్ ,రంగారెడ్డిడీసీసీ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ ,మేరు సేవా సంఘం అధ్యక్షుడు అశోక్ ,మేరు బీసీ రిజర్వేషన్ల పోరాటసమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ నగర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని భరత్ నగర్ చౌరస్తా వద్ద శనివారం సాయంత్రం 'సదర్ ఉత్సవాలు' ఘనంగా జరిగాయి. స్థానిక యాదవులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవం పురస్కరించుకుని తమ ఇళ్ళవద్ద దున్నలను అందంగా ముస్తాబు చేసి, పూజ నిర్వహించి భరత్ నగర్ చౌరస్తాకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భం గా స్థానిక యాదవ్ సోదరులు దున్నపోతుల తో నిర్వహించిన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ హాజరై,తోటి యాదవ్ సోదరులకు దీపావళి, సదర్ ఉత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, వెంకటేష్, ఫారుక్, నరసింహ, ముక్తార్, షకీల్, మల్లేష్, జగదీష్, సలీం, దశరథ్ రెడ్డి, శివాజీ, ఫైజల్, అజయ్, నాని,పద్మ, సురేష్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# 117 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ..

## ఘనంగా నిర్వహించిన ఇసమియా బజార్ ఆర్య వైశ్య సంఘం



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా కోఠి ఇసామియా బజార్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీ రామసహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛణల మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో 117 జంటలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థం , మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేందుకు ప్రతి ఏటా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమిరిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు.

# అర్ధవార్షిక ఆర్థిక ఫలితాలను ప్రకటించిన జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ ( జీ మీడియా), భారతదేశం లో అతిపెద్ద వార్తా నెట్వర్క్లలో ఒకటైన జీ మీడియా ,2024 సెప్టెంబర్ 30న ముగిసిన అర్ధవర్షిక కాలానికి తన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. హెచ్1 ఎఫ్వై25లో జీ మీడియా మొత్తం ఆదాయం రూ.3066.6 మిలియన్లుగా నమోదైంది. ఈబిఐటిడిఏ -166.6 మిలియన్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే నష్టాల్లో తగ్గుదల కనిపిస్తోంది, ఇంతకుముందు హెచ్1 ఎఫ్వై 24లో ఈ నష్టం -399.6 మిలియన్లుగా ఉంది. జీ న్యూస్, సంస్థ యొక్క ప్రముఖ హిందీ వార్తా చానల్, భారతదేశంలో నాలుగవ స్థానంలో నిలిచి 58 మిలియన్ల వీక్షకుల పరిధిని సాధించింది. అదే విధంగా జీ బిజినెస్ 77.4% మార్కెట్ వాటాతో హిందీ బిజినెస్ వార్తల విభాగం లో ముందంజలో ఉంది. కంపెనీ డిజిటల్ విభాగం 11 భాషల్లో 18 బ్రాండ్లతో క్యూ2 ఎఫ్ వై 25లో 1.9 బిలియన్ల పేజీ వ్యూస్ 214 మిలియన్ల మాసిక యాక్టివ్ యూజర్లను సంపాదించింది. సంస్థ, షేర్హోల్డర్ల ఆమోదంతో, రూ.200 కోట్లు సమీకరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ నిధి సేకరణలో భాగంగా 13,33,33,333 సంపూర్ణ పూనియత కన్వర్టిబుల్ వారెంట్లను జారీ చేయనుంది .మరింతగా, జీ మీడియా యొక్క అనుబంధ సంస్థ అయిన జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లట్ డిజిమేట్ ప్రైవేట్ లిమిటెడ్లో పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. డిసెంబర్ 31 లోపు ఈ పెట్టుబడి పూర్తి కావచ్చని భావిస్తున్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తా

## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన రావునగర్ కాలనీ వాసులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలోని రావునగర్ కాలనీ, శ్రీ వెంకటశివ టవర్స్ వాసులు మర్యాద పూర్వ కంగా కలిసి, శాలువాతో సన్మానించి, స్వీట్స్ అందచేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రావు నగర్ కాలనీ అధ్యక్షుడు జోషి, శ్రీ వెంకట శివ టవర్స్ అధ్యక్షులు చింత శ్రీనివాస్ మాట్లాడుతూ..గత 50 సంవత్సరాల క్రితం రావునగర్ కాలనీ ఏర్పడిందని, ఇందు లో 35 ఇండిపెండెట్ గృహాలు, శ్రీ వెంకట శివ టవర్స్ అపార్టుమెంట్ లలో 62 కుటుంబాలు నివాసం ఉంటున్నాయ ని చెప్పారు. కాలనీలో దొంగల బెడద అధికం గా ఉందన్నారు. వినా యక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అపార్ట్ మెంట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయ కుని విగ్రహం వద్ద సౌండ్ బాక్స్ దొంగతనం జరిగిందని తెలిపారు. గత వారం రోజుల క్రితం కాలనీలో ఓ ఇంటిలో కూడా దొంగతనం జరిగిందని చెప్పారు. కాలనీలో రెండు ప్రధాన రహదారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కోరారు. దీనికి సానుకూలం గా స్పందించిన ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలను తప్పకుండా ఏర్పాటు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు లక్ష్మిసుధా, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించాలి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : చిన్న స్థాయిలో సామాన్యులకు అందుబాటులో ఉండేలాగా, నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించాలని డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ఉండాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, నాయకులు మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి , అరుణ్, నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

## హైదర్ నగర్ గ్యార్వీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ గ్రామ పరిధిలోని దర్గా వద్ద ముస్లిం మైనార్టీ ప్రజలు నిర్వహించిన గ్యార్వీ వేడుకల్లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నీ మతాలు కులాలు ఒక్కటే అనే విషయాన్ని గుర్తించి మత సామరస్యంతో అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. అన్నీ మతాల సారం ఒక్కటేనని, ఒకరికి ఒకరూ ప్రేమా ఆప్యాయతలతో సహాయపడుతూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదర్ నగర్ ప్రాంతం తనకు రాజకీయంగా పుట్టినిల్లు వంటిదన్నారు. ప్రజా ప్రతినిధిగా మొదటి ప్రస్థానం హైదర్ నగర్ లో మొదలయ్యిందని అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగిందన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించిన హైదర్ నగర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషిచేసినట్లు తెలిపారు. శ్మశాన వాటికలకు, పాఠశాలలకు, ప్రార్థన స్థలాల కోసం భూములను ఆరోజుల్లోనే ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మొహమ్మద్ గౌసుద్దీన్, గొట్టిముక్కల బాస్కర్ రావు, స్థానిక నాయకులు కలీమ్, నక్క శ్రీనివాస్, న్యాయవాది శ్రీకాంత్, నర్సింగరావు, వెంకటేష్, సలీమ్, మహిళ నాయకురాలు జుబేదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్..కార్తీక మాసం సందర్భంగా ఆదివారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆశీర్వచన చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మహేష్ గౌడ్ భూపాల్ రెడ్డి ,విట్టల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్ఫత్ నగర్‌లో..ఘనంగా 'గ్యార్వీ షరీఫ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఉల్ఫత్ నగర్ లో శనివారం రాత్ర గ్యార్వీ షరీఫ్ వేడుక భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. స్థానిక మసీదు వద్ద ఉల్ఫత్ నగర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మల్కాజిగిరి సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు హబీబుద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, అమీనుద్దీన్ హజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలలో వారు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తదుపరి స్థానిక యువకులు గ్యార్మీ షరీఫ్ జెండాలతో పుర వీధుల్లో ఉరేగింపు జరిపారు. ఈ వేడుకలో స్థానిక మైనారిటీ నాయకులు నవాబ్ సాహబ్, ఇమామ్, ఇర్ఫాన్ సాహబ్, అస్గర్, షౌకత్, సాధిక్, ఫరాజ్, ఎండిషరీఫ్, అక్బర్,బాబు, జైనుద్దీన్, స్థానిక యువత పాల్గొన్నారు

## ఆలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అష్టలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో బాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని మధురా నగర కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో అష్టలక్ష్మి విగ్రహాల నిమిత్తం కోనేరు శ్రీనివాస 5 లక్ష్యల రూపాయలు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అష్టలక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో దాతలు ముందుకు వస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వస్తు రూపేనా, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు, సిహెచ్ లింగయ్య, హేమంత్, రాంబాబు, మద్దయ్య, రామ లక్ష్మా రెడ్డి, హన్మంత్ రావు, బసవరాజు, ఎస్.శ్రీనివాస్, శంకర్, శ్రీనివాస్, నాగేశ్వర రావు, మురళి, సుధాకర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ రామోజు శివకుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ గా బిఆర్ నాయుడు, బోర్డ్ సభ్యులుగా నన్నూరి నర్సిరెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీరామోజు శివ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాతూరు వెంకట్రావు, చేవెళ్ల పార్లమెంట్ నాయకులు ఎన్ఎస్ రాజు లు వారికి మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టీ.ఎన్.ఎస్.ఎఫ్ చేవెళ్ల పార్లమెంట్ నాయకులు సాయిరామ్, సందీప్, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.